# "న్యాయం అన్యాయం చేసింది"

[illegible]

ఆమె వేరే కులానికి చెందిన కారణంగా ఆమె భర్త సోదరులు, సోదరీమణులు ఆమెను ఏనాడూ ఇంటి కోడలుగా అంగీకరించలేదని ఆమె తండ్రి రబీందర్ భాటియా తెలియజేశారు.

సంగీత, ఆమె భర్త అష్-తోష్‌లది ప్రేమ వివాహం. అప్పుడు సంగీత పాట్నా మహిళా కళాశాలలో చదివేది. సంగీతను వివాహం చేసుకుంటున్నానని అష్-తోష్ తన తండ్రితో చెప్పినప్పుడు ఈ వివాహానికి ఆయన ఎంతమాత్రం అంగీకరించలేదు. సంగీత కుటుంబ సభ్యులు కూడా ఈ వివాహాన్ని వ్యతిరేకించారు. ఆర్యసమాజ పద్ధతిలో వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. తలిదండ్రులకు చెప్పకుండా ఢిల్లీ వెళ్ళిపోయారు.

గత సంవత్సరం పాట్నాకు తిరిగివచ్చిన తరువాత వీరిద్దరి మధ్యా వున్న సంబంధ బాంధవ్యాలు దెబ్బతిన్నాయని సంగీత తండ్రి తెలిపారు. ఆర్థిక ఇబ్బందివల్ల అష్-తోష్ తండ్రి దగ్గరికి వెళ్ళి సంగీతను వివాహం చేసుకున్నందుకు క్షమించమని అడిగాడు. జస్టిస్ నాగేంద్రరాయ్ కుమారుడిని 'ఆమెనుంచి విడాకులు తీసుకోమని కోరినట్టుగా చెప్పబడుతోంది.

ఆర్థిక ఇబ్బందుల ఒత్తిడివల్ల తండ్రికి తలవంచక తప్పలేదు అష్-తోష్. వారు ఢిల్లీలో వుండగా సంగీత తండ్రి డబ్బు పంపుతూ వుండేవాడు. పాట్నాకి తిరిగివచ్చిన తరువాత మానివేశాడు.

పాట్నాలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో సంగీత టీచర్‌గా చేరింది. నెలకు 1600 రూపాయలు జీతం.

అష్కుతోష్ గొప్పింటి బిడ్డ కాబట్టి అంతకు ముందు ఖరీదైన జీవితాన్ని గడిపినందున ఆ డబ్బు వారికి సరిపోయేది కాదు. రాజేంద్రనగర్ మొహల్లాలో ఓ అద్దె ఇంటిలో వుండేవారు. తండ్రి నుంచి డబ్బు తీసుకురమ్మని భర్తకు నచ్చజెప్పేది సంగీత. ఈ విషయాన్ని ఆమె ఇంటి చుట్టుప్రక్కలవారు ధృవీకరించారు.

ఆర్థిక ఇబ్బందులు తరుచువారిమధ్య ఘర్షణలకు కారణాలయ్యాయి. అష్కుతోష్ భార్యను తండ్రి దగ్గర నుంచి డబ్బు తీసుకురమ్మని తరచు ఒత్తిడి చేసేవాడని చుట్టుప్రక్కలవారు చెప్పారు.

'అష్-తోష్ నన్నేనాడూ కట్నం అడగలేదు. మళ్ళీ ఇస్తానని అప్పుడప్పుడు అప్పుగా డబ్బు తీసుకునేవాడు' అన్నారు రబీంద్ర భాటియా. మే 18న తేదీన అష్కుతోష్ ఓ పెళ్ళి పార్టీలో భార్య సంగీతను కొట్టాడు. ఏడుస్తూ ఆమె పుట్టింటికి వెళ్ళిపోయింది. 'అష్-తోష్' జస్టిస్‌రాయ్ ఇంటికి వెళ్ళిపోయాడు. సంగీత, ఆమె తండ్రి 'అష్-తోష్'ని గురించి తెలుసుకునేందుకు జస్టిస్ రాయ్ ఇంటికి వెళ్ళారు గాని వారిని లోపలికి రానివ్వలేదు. తండ్రి వద్దన్నా వినకుండా మళ్ళీ మామగారి ఇంటికి వెళ్ళింది భర్త కోసం. అక్కడ ఏం జరిగిందో ఎవరికీ తెలియదుగాని సంగీత చాలా నిరాశగా నిస్పృహతో ఇంటికి తిరిగి వచ్చింది.

ఆమెను కోడలిగా జడ్జిగారు ఎంతమాత్రం అంగీకరించలేదని రబీంద్ర భాటియా తెలిపారు.

తన భర్త తన దగ్గరికి తిరిగి రాడని ఆమె తల్లితో చాలాసార్లు చెప్పింది.

సంగీత ఆత్మహత్య చేసుకున్న రోజున జస్టిస్ రాయ్ ఊళ్ళో లేరు. ఆత్మహత్య వార్త విన్న ఆయన వెంటనే పాట్నా తిరిగివచ్చి ఆమె భౌతికకాయాన్ని స్వాధీనం చేసుకుని దహనసంస్కారం జరిపించవలసిందిగా 'అష్-తోష్'ను ఆదేశించారు. పోలీసులు సంగీత శవాన్ని ఆమె తలిదండ్రులకు స్వాధీనపరచాలని నిశ్చయించుకున్నారు.

ఆమె శవాన్ని స్వాధీన పరచవలసిందిగా సంతోష్ తనను ఓ పదిమంది మనుషులతో వచ్చి బెదిరించాడనీ, అలా చెయ్యకపోతే తీవ్రపరిణామాలనెదుర్కోవలసి వస్తుందని బెదిరించాడనీ సంగీత సోదరుడు అరవింద్ తెలిపారు. ఆమె ఆత్మహత్యకు ముందు రాసిన ఉత్తరం ఆధారంగా పోలీసులు అష్-తోష్ పైనా, ఆయన తండ్రి జస్టిస్ రాయ్‌పైనా కేసులు నమోదు చేశారు.

జూన్ 13న జస్టిస్ రాయ్ ఇంటిపై రెయిడ్ చేసి ఇద్దరూలేని కారణంగా తిరిగి వచ్చేశారు పోలీసులు.

వీరిని అరెస్ట్ చేయకపోవడంపై మహిళా



[illegible]



★ బాబుతో సంగీత భర్త అశుతోష్, సంగీత

సంఘాలు పెద్ద ఎత్తున పట్నాల్లో ప్రదర్శనలు జరిపాయి. ఇద్దరిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశాయి.

'పోలీసుల్లో కొందరు ఆయన బంధువులున్నారు. అందుకే వారిద్దరిని అరెస్ట్ చేయడంలేదు. వారిద్దరూ ఇంట్లోనే వున్నారు' అన్నారు ప్రగతిశీల మహిళా సంఘ్ సెక్రెటరీ సరోజ్ బేబీ.

పోలీసులు ఈ కేసును అపార్థంగా తారుమారు చేస్తారని భావిస్తున్నారు సంగీత తండ్రి రవీంద్ర గాయజూ.

కిశోర్.జె

మీ మనోభావాలకు దర్పణం

# మీ మనసు తెలుసుకోండి

ఆమె పేరు భారతి.

వూరు విశాఖపట్నం.

ఆమె ఓ విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతోంది. ఆ వ్యాధి హిప్నటిజం ద్వారా నయమవుతుందని తెలిసి ఒక హిప్నటిస్ట్ దగ్గరికి వెళ్ళింది. అక్కడ జరిగిందేమిటో ఆమె మాటల్లోనే విందాం.

మా వైజాగ్‌లోనే ఒక హిప్నటిస్ట్ వున్నారని తెలిసి మా అమ్మగారిని తీసుకుని వెళ్ళాను. నాకున్న వ్యాధిని హిప్నటిజం ద్వారా తగ్గించవచ్చునన్న విషయం ఇచ్చితంగా తెలుసుకున్నాకనే ఈ ప్రయత్నం చేశాను.

ఆ హిప్నటిస్ట్ మా మమ్మీని ప్రక్క గదిలో కూర్చోబెట్టారు. నన్ను రూములో నేలమీద పడుకోమన్నాడు.

**'ఒంటిని అంటిపెట్టుకుని వుండేవి ఏమీ వుండకూడదు. చీర, పమిట తీసెయ్యమన్నాడామేను ఆ కుహానా హిప్నటిస్టు!'**

1 నుంచి 100 వరకు అంకెలు లెక్కపెట్టమన్నాడు. తరువాత 25 నుంచి 1 వరకు చెప్పమన్నారు. ఆ తరువాత ఒంటిని పట్టివుంటేని ఏవీ వుండకూడదన్నాడు. చీర, పమిట తీసెయ్యమన్నాడు. హిప్నసిస్‌లోకి పంపేముందు శరీరంలోని అవయవాల మొత్తం అన్నింటిపై నా చెయ్యి వుంచి అంటే మీ కళ్ళు రిలాక్స్ అవుతున్నాయి. ఇలా ప్రతి పార్ట్ మీద చేతులు వుంచి చెప్పాలి అన్నాడు. దానికి నేను ఒప్పుకోలేదు. డాక్టర్ అయినా అవసరమైన పార్ట్ మాత్రమే పరీక్షిస్తారు. కాని ఇలా ఒళ్ళంతా తాకితే చిరాకనిపించింది. ఇంకేమీ చేయవద్దని లేచి నిలబడ్డాను. ఆ తరువాత ఆయన ఏవో సజెషన్స్ ఇచ్చారు కాని నేను ట్రాన్స్‌లోకి ఏమీ వెళ్ళలేదు. నాకు హిప్నటిజం పట్ల సరయిన అవగాహన లేదు. కాని హిప్నసిస్‌లోకి పంపే పద్ధతి ఇదికాదేమోనని పించింది. మళ్ళీ ఆయన అన్నారు మీ ఆడవాళ్ళతో ఇదే ఇబ్బంది. అదే మగవాళ్ళయితే ఏ గొడవా వుండదు. తేలికగా ట్రాన్స్‌లోకి పంపవచ్చు అని.

ఒక వేళ పద్ధతి అదే అయితే గనుక నాకు అసలు క్యూర్ చెయ్యనవసరం లేదనిపించింది. నాకు 22 సంవత్సరాలు డిగ్రీ పాసయి ప్రైవేట్‌గా యూనివర్శిటీలో ఎం.కాం. చేస్తున్నాను. ఫస్టియర్ అయిపోయింది. ఫైనల్ ఇయర్ చదువుతూ వున్నాను. మా ఆర్థిక పరిస్థితి కూడా కొంచెం డల్‌గా వుంది. నేను ఉద్యోగం చెయ్యడం తప్పని పరిస్థితి. అయితే 'జాబ్'కి వెళ్ళాలంటే భయం. ఎవరితోనైనా మాట్లాడాలంటే భయం. కొత్తవాళ్ళను పలకరించాలంటే ఆందోళన. సాధ్యమైనంత వరకు తప్పించుకు తిరుగుతూ వుంటాను. అయితే ఇవన్నీ ఈ మధ్యనే అంటే గత రెండేళ్ళుగా ప్రారంభమయ్యాయి. ఇంకా ముఖ్యమైన సమస్య ఏమిటంటే ఈ మధ్య నేను ఎవరివైపు చూసినా మాటిగా చూడలేకపోతున్నాను. ఆడవాళ్ళవైపు చూస్తే వారి 'బ్రెస్ట్'వైపు, మగవారివైపు చూస్తే 'పెన్నిస్'వైపు చూస్తున్నాను. అయితే నా మనసులో వారి పట్ల ఎలాంటి చెడు అభిప్రాయమూ లేదు. కాని, చూసేటప్పుడు నాకు తెలియకుండానే నా దృష్టి అలా మళ్ళుతుంది. మీరు నాకు కనిపించని వ్యక్తి కనుక ఉత్తరం ద్వారా మీకు చెప్పాలంటే నాకు సిగ్గనిపించడం లేదు. నాకు సెక్సువల్ డిజైర్‌గాని, వారిపట్ల చెడు అభిప్రాయం గాని వుండవు. నా మనసు నా కంట్రోల్‌లో వుండడం లేదు. మరి ఎందుచేత ఇలా జరుగుతోంది? ఈ పరిస్థితి వలన ఇంతవరకూ నేనంటే గౌరవం ఇచ్చేవారు ఇప్పుడు నన్ను చులకనగా చూస్తారేమోనన్న భయం కలుగుతోంది.

ఇదీ ఆమె నుంచి వచ్చిన ఉత్తరం. ఆమె చెప్పిన ఈ విధమైన కుహానా హిప్నటిస్ట్‌లుండటం వల్లనే సత్శీలురైన హిప్నటిస్టులకు కూడా చెడ్డపేరు వస్తుంది. ఇటువంటి మానసిక సమస్యలను మనం హిప్నటిజం ద్వారా తగ్గించుకోవచ్చు. ముందుగా ఆ అమ్మాయిని హిప్నటైజ్ చేసి ఈ విపరీత సెక్స్ ధోరణికి తగిన కారణం తెలుసుకోవాలి. ఆ కారణం కనుక్కున్నప్పుడు ట్రీట్‌మెంట్ సులభమవుతుంది. కేవలం సజెషన్స్ ద్వారానే అంటే శరీరాన్ని ముట్టుకోకుండా ట్రాన్స్‌లోకి తీసుకు వెళ్ళవచ్చు.

ఆమె వైజాగ్ నుంచి వచ్చి నన్ను కలిసింది.

ఆమెది మానసిక సమస్య. వాళ్ళు పెరిగిన వాతావరణాన్ని బట్టి వారి స్నేహితులు వారితో ప్రవర్తించిన తీరుని బట్టి, తలిదండ్రుల ప్రేమానురాగాలు లేకపోవడాన్ని బట్టి, లేదా చిన్నపిల్లలే కదా వాళ్ళకేం అర్థమవుతుంది. అనుకుని వారి ఎదుటే తలిదండ్రులు అసభ్యప్రవర్తన ఇవన్నీ కాకపోయినా కూడా మానసిక ప్రవర్తనలో వేరే ఏదైనా మార్పువచ్చినా కూడా సెక్స్‌లో విపరీతమైన ధోరణులు వస్తాయి.

దాదాపు ఒక వారం ట్రీట్‌మెంట్ తరువాత ఈ విపరీతమైన మానసిక సమస్యను పూర్తిగా తగ్గించవచ్చు. ఆమె ఆత్మవిశ్వాసం బాగా పెంచవచ్చు.

డా. వి.నగేష్
403, ఫోర్త్ ఫ్లోర్,
ఐశ్వర్య బిల్డింగ్స్,
పారడైజ్ థియేటర్ వద్ద,
126, యం.జి. రోడ్,
సికింద్రాబాద్ – 500 003.